
## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి




మెయిన్‌లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 20 జులై, 2026 | పేజీలు : 06


# కాలం తెచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది

### హిట్లర్‌లా ప్రవర్తిస్తున్న రేవంత్‌రెడ్డి
### ఇప్పుకైనా వెంటనే కాళేశ్వరం కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయాలి
### మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్ధిపేట :** కెసిఆర్‌ను తిట్టిపోస్తే నీళ్లు రావని.. గోదావరి ఎత్తిపోస్తే నీళ్లు వస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్ల కరువు, ఎరువుల కరువు, సంక్షేమ పథకాల కరువు, అభివృద్ధి కరువని విమర్శించారు. ముఖానికి మొగులుకు చూసుడు లేదని కాళేశ్వరం కట్కా ఎత్తితే చాలని రిజర్వాయర్లు నిండుతాయని,పంట పోలాలకు నీళ్లు పోతాయని కెసిఆర్ ఆనాడే చెప్పారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు, కరువు నుండి కాపాడుకునేందుకు రంగనాయక్‌సాగర్‌ను నింపాలని రైతులు స్వచ్ఛందంగా ఈ పాదయాత్రలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. ఆదివారం సిద్ధిపేట జిల్లాలోని రంగనాయక్ సాగర్‌ను నింపాలని డిమాండ్ చేస్తూ చిన్నకోదురు మండలం వేలాదిమంది రైతులు అనంతగిరి నుండి రంగనాయక్‌సాగర్ వరకు మహాపాదయాత్ర చేపట్టారు. కాళేశ్వరం జలాల కోసం వేలాది మంది రైతులు కదం తొక్కారు. రైతులకు కలిసి నడిచిన మాజీ మంత్రి హరీష్‌రావు రంగనాయక్ సాగర్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఏదిఏమైన రేవంత్‌రెడ్డి కళ్లు తెరవాల్సిందేనన్నారు.రేవంత్‌రెడ్డి కళ్లు తెరవకుంటే అన్ని మండలాల్లో రైతులు ఈలానే బయలుదేరి పాదయాత్ర చేపడుతారన్నారు. నిజం చెప్పాలంటే ఈ కరువు కాలం చెప్పిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువు అని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో కరువు అంటే తెలియదని, రైతులు ఫోన్ చేయగానే కాల్వ గేట్లు ఎత్తుడే అని, ఎండకాలంలో కూడ చెరువుల మత్తడి

వివరాలు 2లో



# నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తోందని, యువతకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగంలోనూ మెరుగైన ఉద్యోగ అవకాశాలు అందించేందుకు పలు కార్యక్రమాలను చేపడుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కెడిసి)లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగాల కోసం వచ్చిన యువతను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తున్నామని తెలిపారు. అర్హత, ప్రతిభ కలిగిన ప్రతి యువకుడు ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించడం అభినందనీయమన్నారు.ఉద్యోగాల కోసం వచ్చిన యువకులు, యువతులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి విద్యార్హతలు, ఆసక్తులు, ఉద్యోగ అవకాశాలపై ఆరా తీశారు. అలాగే వివిధ ప్రైవేట్ రంగ సంస్థల ప్రతినిధులతో సమావేశమై స్థానిక యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కెడిసి) ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమావేశమైన ఎమ్మెల్యే కళాశాలలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన పనులపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు. వాటిని సంబంధిత శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యా సంస్థల బలోపేతం, యువతకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. యువత ఉద్యోగాలు పొందడమే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు విష్ణు రెడ్డి,ఆర్టీఏ మెంబర్ పల్లకొండ సతీష్,కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# పాండవుల గుట్టలో ఒంటికి, రెంటికి కష్టమే

### మరుగు దొడ్లు లేక మహిళా పర్యాటకుల ఇబ్బందులు
### పని చేయని బోర్లు, వాటర్ ప్లాంట్
### జియో హెరిటేజ్ గుర్తించిన ప్రాచీన స్థలంను పట్టించుకొని అధికారులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జియో హెరిటేజ్ గుర్తింపు పొందిన పా ండవుల గుట్ట పర్యాటక కేంద్రంలో కనీస సౌకర్యాలు లేక ప ర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోనే ప్రా చీన చరిత్ర కలిగిన ప్రదేశంగా పేరుగాంచిన పాండవుల గుట్ట కు రోజూ వందలాది మంది పర్యాటకులు వస్తున్నారు. పర్యాటకుల నుండి 20 రూపాయలు వసూలు చేసి ఒంటికి, రెం టికి కష్టమే అన్నట్లుగా ఉందని పర్యాటకులు వాపోతున్నారు.

**పర్యాటకుల నుండి టోకెన్ వసూలు**

జియో హెరిటేజ్ లో స్థానం సంపాదించిన పాండవుల గుట్టకు నిత్యం పర్యాటకులు సందర్శిస్తున్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పరాటకుల దగ్గర నుండి ఒక్కొక్కరికి 20 రూపాయల చొప్పున టోకెన్ ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ సందర్శకులకు సౌకర్యాలు కల్పించడంలో అటవీశాఖ అధికారులు విఫలమవుతున్నారని పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పనిచేయని సిసి కెమెరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పాండవుల గుట్టలు :** గతంలో పాండవుల గుట్టలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నుండి అధికారులు సీసీ కెమెరాలు

వివరాలు 2లో





## మానవాళి సంక్షేమానికి దేవతల బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** దేవతల పేరుతో నిర్వహించే బ్రహ్మోత్సవాలు మానవాళి సంక్షేమానికే ఉపయోగపడతాయని శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి అన్నారు. జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం జరిగి 36 వసంతాలు నిండిన సందర్భంగా నిర్వహిస్తున్న తృతీయ పుష్కర వేడుకలలో జీయర్ స్వామి పాల్గొని ప్రారంభించి ఉత్సవాలకు సారథ్యం వహించారు. ఆదివారం అగ్ని పురుషుని ఆగమనంతో మహాసుదర్శన యాగంకు అంకురార్పణ జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పెద జీయర్ స్వామి వారు భూమి పూజ చేసిన ఈ దేవాలయం తృతీయ పుష్కర వేడుకలు జరుపుకోవడం ఆనంద దాయకమన్నారు. భక్తుల కొంతు బంగారంగా వెలుగొందుతున్న బాణాపురం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా స్వామి ఆశీస్సులు లభించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు కృష్ణమూర్తి, గోపయ్య, లక్ష్మి నర్సయ్య, లక్ష్మి నారాయణ, రవీంద్రనాథ్ గుప్త, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని అన్ని వసతి గృహాలలో కనీస వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం బీసీ హాస్టల్‌లో వార్డెన్ అనూషతో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్లేట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి విద్యారంగ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో పనిచేస్తున్నట్లు వివరించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్నా, వార్డు సభ్యులు వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/మంగపేట:** మండలం లోని జబ్బోని గూడెం గ్రామానికి చెందిన జబ్బ వెంకటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా ఆదివారం దశదిన కర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి కృష్ణ అధ్యర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపి జబ్బ వెంకటేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతీ చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మృతుని సతీమణి చామంతి కి పార్టీ తరఫున ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని తాటి కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమలో చిట్టిమల్ల సమ్మయ్య, పప్పు వెంకటరెడ్డి, చిలకమర్రి రాజేందర్, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, సింగిల్ విండో డైరెక్టర్ నూనె లింగయ్య, ఎస్‌కె కుర్బాన్ అలీ, జబ్బ నాగేశ్వరరావు, గుడిసేవ నాగేశ్వరరావు, ఎండి అయుబ్ ఖాన్, మూగల రాము, జాడీ కృష్ణ, నూతి రాజాశేఖర్, వల్లేపోగు వినోద్ పాల్గొన్నారు.

## సోనమ్ వాంగ్ చుక్‌తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** 24 లక్షల మంది విద్యార్థుల తరపున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినటువంటి సోనమ్ వాంగ్ చుక్ ను ఢిల్లీ పోలీసులు అప్రజా స్వామికంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు ఖండించి, తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు సోనమ్ వాంగ్ చుక్ తో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. బిజెపి ప్రభుత్వం హయాంలో 86 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని, జాతీయ స్థాయి ఎంట్రన్స్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం, బిజెపి పార్టీ కార్యకర్తలు సోనమ్ వాంగ్ చుక్ ను చైనా, పాకిస్తాన్ ఏజెంట్ అంటూ సోషల్ మీడియాలో అబద్దాలతో కూడిన అవస్తవాలను ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని , పేపర్ లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్,పివైఎల్ జిల్లా నాయకులు రంజిత్,డీఎస్సీ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, ఎంఎస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి బొచ్చు తిరుపతి, బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు బోట్ల మనోహర్, ఎంఎస్ ఫ్ శ్రీనాథ్ డీఎస్సీ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో అంతర్గత విబేధాలు

**ప్రజాపక్షం /శాయంపేట :** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు, సినీయర్ నాయకులకు విలువ ఇవ్వడం లేదు, కొందరు నాయకులు చెప్పిందే ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు వేదాం. చెప్పుడు మాటలకూ దూరం పెడుతుండడంతో ఎవరికి చెప్పుకోలేక విసుగేతి పోతున్న నాయకులు బిఆర్ఎస్ వైపు ఎదురు చూస్తున్నట్లు శాయంపేట మండలంలో చర్చ జరుగుతున్నది. పార్టీ లో ఉన్న మాకు అటువంటి పదవులు, అవకాశాలు కల్పించడం లేదని నిరాశతో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత విభేదాలు నాయకులను తమ చుట్టూ తీపుకోంటున్నారే తప్ప అభివృద్ధి వర్కులు ఇచ్చింది లేదని చిన్న చూపు చూస్తూండడమే పార్టీ మరాలానే ఆలోచనవస్తుందనే అభిప్రాయం వారిలో కలుగుతున్నట్లు తెలుస్తుంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయ చేసుకోవడం లేకనే ఇతర పార్టీలలో చేరాలని చూస్తున్నట్లు బహటంగా చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమన్వయం, సమన్యాయం చేస్తాడో వేచి చూస్తాం. మండలం లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఇద్దరు ఓకే పార్టీ నుంచి నిలబడడం రెబల్ అభ్యర్థులు గెలువం పార్టీ లో అసమతి ప్రజలకు తెలిసి పోయింది. అలాగే చేనేత సహకార సంఘం చైర్మన్ పదవి ఇద్దరు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు కావడం ఇక్కడ సైతం రెబల్ అభ్యర్థి చైర్మన్ పదవి దాకిచ్చు కున్నాడు. సమన్వయలోపం పార్టీ లో అంతర్గత విభేదాలు కారణమని చర్చ జరుగుతుంది.

## రాష్ట్రంలోని మిల్లర్లలందరికీ ఓటు హక్కు కల్పించాలి



**ప్రజాపక్షం/ములుగు:** రాష్ట్ర ప్రభుత్వానికి సిఎంఆర్ పెట్టె రైస్ మిల్లర్లు అందరికీ త్వరలో జరిగే రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆరు జిల్లాలకు చెందిన అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. 2013 నుండి అసోసియేషన్‌కు ఎన్నికలు జరగకపోవడంతో అప్పటి నుండి ఒకే కార్యవర్గం అధికారంలో ఉందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్న మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంలో ఆ కమిటీ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. మిల్లర్ల సంక్షేమానికి వారు చేసింది ఏమి లేదన్నారు. దీనితో సదరు అసోసియేషన్ నుండి మ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు బయటకు అసోసియేషన్‌కు ఎన్నికలు జరగకపోవడంతో అప్పటి నుండి ఒకే కార్యవర్గం అధికారంలో ఉందని అప్పటి నుండి ఒకే కార్యవర్గం అధికారంలో ఉందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్న మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడంలో ఆ కమిటీ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. మిల్లర్ల సంక్షేమానికి వారు చేసిందేమి లేదన్నారు. దీనితో సదరు అసోసియేషన్ నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు తోట సంపత్ కుమార్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవునూరి అంజయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షులు ముత్తయ్య, భూపాలపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు కోరే రవి, మహబూబాబాద్ జిల్లా కోశాధికారి సతీష్, వివిధ జిల్లాల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే ప్రాణం ఇస్తా



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పార్టీ నాయకులు పత్రికా మిత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ కుటుంబం మొదటి నుంచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తోందని తెలిపారు. మా తల్లిదండ్రుల నుంచి కాంగ్రెస్ పార్టీనే చూస్తూ పెరిగాను నాకు ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ తప్ప మరో పార్టీ గురించి తెలియదు. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాను నా ఉద్యోగాన్ని కూడా వదిలి పార్టీ కోసం పనిచేశాను నా ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూనే ఉంటాను అని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పకుండా తగిన గుర్తింపు ఫలితం ఉంటుందని అందుకు నిదర్శనం నాకు లభించిన పదవే అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు ఆక రాధాకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతో పాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి సురేందర్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, బండ జగన్, మోహన్ రెడ్డి, బాడిషా ఆదినారాయణ, కొంకతి సాంబశివరావు, పెద్ది నరసింహారావు, గాదె శ్రావణ్ కుమార్, వెంకటేశ్వర్లు, బసరికారి హరికృష్ణ పాల్గొన్నారు.

## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు ఇది

మొదటి పేజీ తరువాయి

దూకేవన్నారు. రేవంత్‌రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించి కెసిఆర్‌కు మంచి పేరు వస్తుందని చెప్పి కాళేశ్వరం కట్కా ఎత్తడం లేదన్నారు. కెసిఆర్‌ను తిడితే రేవంత్‌రెడ్డి మనస్సు ఆనందపడుతుందమో కాని రైతుల మనస్సు ఉసురు మంటుందన్నారు. రేవంత్‌రెడ్డి తిట్టుడు బంద్ చేసి నీళ్లు వడిసి పట్టుకుంటున్నారన్నారు. 70 టిఎంసీల నీళ్ల మోటర్లు ఆన్‌చేయకుండ ఆంధ్రా ప్రాంతానికి విడిచిపెట్టిండన్నారు. రంగనాయక్ సాగర్ చిన్నపోయిందని, గుండ్లు,రాళ్లు. తాటిచెట్లు మళ్లీ కన్పిస్తున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికైన కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్,కొండపోచమ్మ సాగర్ నీళ్లు నింపాలన్నారు. రేవంత్‌రెడ్డి అనంతగిరి పోచమ్మ తల్లి చాల పవర్‌పుల్, అనంతగిరి నీళ్లు ఎత్తకుంటే పోచమ్మ తల్లి, రేవంత్‌రెడ్డి భరతం పట్టడం ఖాయం అని హెచ్చరించారు. రిజర్వాయర్లకు కెసిఆర్ దేవుళ్ల పేరు పెట్టాడని వాళ్లే నీసంగతి చూసుకుంటారన్నారు.పాలకులు పాపం చేస్తే దేశానికి,రాష్ట్రానికి పాపం తగులుతుందన్నారు. రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఓట్టు పెట్టి తప్పటం వల్ల రాష్ట్రానికి కరువు వచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులను అడుగడుగున మోసం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హిట్లర్‌లా ప్రవర్తిస్తున్నారని, కాళేశ్వరం కట్కా వత్తమంటే జైల్లో పెడుతానని అంటున్నారని విమర్శించారు. కెసిఆర్‌కు పేరు వస్తుందని కాళేశ్వరం మోటర్లు ఆన్‌చేయటం లేదన్నారు. నారాయణరావవుపేట, సిద్దిపేట. నంగునూరు, రైతులు సైతం పాదయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, రాదకిషన్ వర్మ, బిఆర్ఎస్ నేతలు,వేలాది మంది రైతులు పాల్గొన్నారు.

## పాండవుల గుట్టలో ఒంటికి, రెంటికి కష్టమే

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు.కానీ ప్రస్తుతం సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయని పలువురు పర్యాటకులు ఆరోపణలు చేస్తున్నారు.

**పని చేయని ఆర్వో వాటర్ ప్లాంట్:** పాండవుల గుట్టను సందర్శించే పర్యటకళకు ఉచితంగా త్రాగునీరు అందించేందుకు సుమారు మూడు లక్షల రూపాయలు వెచ్చించి అధికారులు ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆర్వో వాటర్ ప్లాంట్ శిథిలావస్థలో ఉండడంతో పాండవుల గుట్ట సందర్శనకు వచ్చిన పర్యటకులు తాగునీరు దొరకగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**విద్యుత్ సదుపాయం లేక.. బోరు మోటర్ నడవక :** పాండవుల గుట్ట సందర్శనకు వచ్చిన పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బోర్వెల్ ప్రస్తుతం సరైన విద్యుత్ సదుపాయం లేకపోవడంతో పనిచేయడం లేదని పర్యటకులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలకు కావలసిన నీరు అందుబాటులో లేకపోవడంతో సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**శిథిలావస్థలో విశ్రాంతి హాల్:** పాండవుల గుట్టలోని హరిత హోటల్ ప్రాంగణంలో పర్యాటకుల విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాటు చేసిన విశ్రాంతి హాల్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని చెప్పవచ్చు. చుట్టూ పరిసరాలలో పరిశుభ్రత లేకపోవడం పైకప్పు పై రేకులు తొలగిపోవడంతో పర్యాటకులు విశ్రాంతి తీసుకునేందుకు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి పర్యాటకులు కావలసిన అన్ని వసతులు వసతులు కల్పించాలని సందర్శకులు కోరుతున్నారు.

## ఆగష్టు 25న కొడకండ్ల బయన్న ముత్యాలమ్మ బోనాలు: సర్పంచ్




**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని ప్రతి ఏడాది ఎంతో వైభవోపేతంగా నిర్వహించుకునే కాలభైరవ స్వామి బయన్న, ముత్యాలమ్మ బోనాల పండుగ జరుపుకోవడం కోసం వేద నిర్ణయం మేరకు అన్ని కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో శ్రావణ మాసం రెండవ మంగళవారం ఆగష్టు 25వ తేదీన నిర్ణయించినట్లు సర్పంచ్ దూల మమత సతీష్ గౌడ్ తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలలో పాల్గొనేందుకు దేశ నలుమూలన ఉన్న భక్తులు వస్తారని వారి కోసమే ముందస్తు సమాచారం ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గౌతం శర్మ, దక్షిణా మూర్తి, ఉప సర్పంచ్ ఎండీ షన్న, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఆర్టీసి ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఏల సుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బూత్ లెవల్ ఏజెంట్లు, స్థానిక ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలపై అవగాహన కల్పించి, సరైన వివరాలతో ఫారాలు నింపి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మల్లయ్య, సోమయ్య, బాలయ్య, రామచంద్రు, నరసింహ, యాదగిరి, రాములు, రవి, మల్లేష్, నవీన్, అనిల్, సామ్రాట్, మధు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన అనిల్ కుమార్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ చిన్నాన్న బాలయ్య మృతికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ నివాళులు అర్పించారు. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు కృష్ణ, నాయకులు నాగరాజు, ఉమేష్, యాకస్వామి, రామచంద్రు, జాకీర్, నర్సింగరావు, సురేష్, పాల్గొన్నారు.

## నరకయాతనంగా కొనసాగుతున్న ప్రయాణం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** సాగరం క్రాస్ రోడ్డు నుండి తిడుగు వరకు ప్రయాణికులకు నరకప్రాయంగా రోడ్డు మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. సాగరం క్రాస్ నుండి తిడుగు వరకు శిథిలా వస్థలో ఉన్న రోడ్డును సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు శిథిలా వస్థగా మారి గుంతలుగా ఉండడం వల్ల ప్రయాణికులు వాహనదారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పాలకులు మారుతున్నా కూడా రోడ్డు పరిస్థితి మారడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మత్తులు చేయించి ఆయా గ్రామాలకు సౌకర్యవంతమైన రోడ్డు కల్పించాలని లేదంటే రెండు గ్రామాల ప్రజలను ఏకం చేసి రోడ్డుపై ధర్నాలు చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు సుధాకర్, నర్సింగ్, చిరంజీవి, సుధాకర్, బాబు, శ్రీరాములు, కొమురయ్య, కుమార్, బుచ్చయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డిపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిద్ధి నర్సమ్మ మల్లయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో జనగామకు చెందిన శ్రీ సరోజిని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శిబిరం జరిగింది. ఈ ఉచిత శిబిరంలో గ్రామానికి చెందిన 100 మందికి పైగా ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆసుపత్రి వైద్యులు రోగులను క్షుణ్ణంగా పరీక్షించి వారి ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు అందించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:** తెలంగాణ వడ్డెర సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బొంత రమేష్ అధ్యక్షతన ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల వడ్డెర సంఘం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని అన్ని గ్రామాల కుల పెద్దల సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు.నూతన మండల అధ్యక్షుడిగా గొల్లెన ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా అల్లెపు ప్రశాంత్, కోశాధికారిగా అల్లెపు రాజు , ఉపాధ్యక్షులుగా బొంత కుమారస్వామి, ఆలకుంట సమ్మయ్య, కార్యదర్శులుగా శివరాత్రి బిక్షపతి, గండికోట రాము, సహాయ కార్యదర్శులుగా వల్లపు సాంబరాజు,గండికోట జంపయ్య, ఎల్కతుర్తి పట్టణ అధ్యక్షుడిగా ఓర్సు కుమారస్వామి , మండల యూత్ ఇన్‌చార్జిగా బొంత అర్జున్, ఏకగ్రీవంగా నియమితులయ్యారు.అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలో మూడు వేలకుపైగా వడ్డెరలు నివసిస్తున్నారని వారి హక్కుల పరిరక్షణ సంక్షేమం అభివృద్ధి కోసం అందుబాటులో ఉండే విధంగా బలమైన మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వడ్డెర సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి సంఘం ఎన్నో ఏళ్లుగా కోరుతున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ, రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వల్లెపు సమ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రవీందర్, వల్లపు వెంకన్న, వివిధ గ్రామాల కుల పెద్దలు సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండలో ఘనంగా ఒబిసి ఆత్మీయ సన్మాన సభ

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ కళాశాల ఆడిటోరియంలో కూడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన బీసీ నాయకుల ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుఅకాడమీ చైర్మన్ వెంకటనారాయణ, మేరా సహకార సంఘాల కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం లను సన్మానించి అభినందనలు తెలిపారు.ముఖ్యఅతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ హాజరయ్యారు.పెద్దసంఖ్యలో బిసిలు, బీసీ ప్రజాప్రతినిధులు,మేధావులు, సామాజికవేత్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కులాల లెక్క లేదని,కమిషన్లు చెప్పిన అంశాలను తుంగలో తొక్కారన్నారు.బీసీల కోసం ఏనాడు ప్రభుత్వాలు ఆలోచించలేదని,బీసీలను అణగదొక్కడమే లక్ష్యంగా ఆధిపత్య కులాలు పనిచేస్తున్నాయన్నారు. మెజారిటీ బీసీలకు మంత్రిత్వ శాఖ లేకుండా అణచివేఆధిపత్య కులాలు, వాళ్ళ వారసులే ఉన్న స్థానాల్లో ఉన్నారన్నారని,గ్లోబలైజేషన్ కారణంగా నష్టపోయింది బీసీ కులాలేనని,42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఓబిసి జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు,పాల్గొన్నారు.




## విజయవంతంగా నిఖిల్ మారథాన్

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచే లక్ష్యంతో గుంజేడు నుండి ఏకశిల పార్కు వరకు రన్ చేసినట్టు నిఖిల్ తెలిపాడు. ఆయన తన యాత్రను పూర్తి చేసిన అనంతరం ఏకశిలా పార్కు లో పర్యాటక శాఖ అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ములుగు జిల్లాకు చెందిన గిరిజన యువకుడు, ఎన్ఐటీ కాలికట్ విద్యార్థి, ఎండ్యూరెన్స్ స్పోర్ట్స్ లో పాల్గొంటున్న నిఖిల్ కుమార్ ఆదివారం నాడు తన హెరిటేజ్ రన్ ను విజయవంతంగా పూర్తి చేశాడు అని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.జూలై 17 అర్ధరాత్రి 12 గంటలకు గుంజేడు ముసలమ్మ ఆలయం నుంచి తన రన్ ప్రారంభించి 70 కిలోమీటర్ల హెరిటేజ్ రన్, ఉదయం 10 గంటలకు హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద ముగించారు. ఈ హెరిటేజ్ రన్ ద్వారా తెలంగాణ పర్యాటక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటడంతో పాటు యువతలో ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలిపై చైతన్యం కల్పించాలనే సంకల్పంతో ఈ ప్రయత్నం చేశానని నిఖిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య కిరణ్, లోకేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## అనుభవాల జ్ఞాన సంపదే సీనియర్ సిటిజన్స్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సీనియర్ సిటిజన్స్ అంటే అనేక అనుభవాల జ్ఞాన సంపద అని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ ఆధ్వర్యంలో గోపాలపురంలో ఏర్పాటుచేసిన 4వ మహాజన సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ తమ జీవితంలో ఇప్పటివరకు ఎన్నో కష్టనష్టాలను అనుభవించి సుఖ షాంతులతో గడపాల్సిన తరుణంలో సామాజ సేవలో పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ హైదరాబాద్ అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ.. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా నిలబడాలని అన్నారు. కే యూ రిటైర్డ్ ప్రొఫెసర్ సుజాత మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంస్థలలో మహిళలపాత్ర పెరగాలని అన్నారు. వృద్ధుల్లో పురుషులకంటే మహిళలే ఎక్కువగా ఇబ్బందులనిదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమానికి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య అధ్య క్షత వహించగా కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, వరంగల్ సంస్థ అధ్యక్షులు మల్లారెడ్డి, పరకాల అధ్యక్షులు రేపాల నరసింహారాములు, చెన్నారావుపేట అధ్యక్షులు, త్యనారాయణ, ములుగు కార్యదర్శి భూమ రెడ్డి, ప్రేరణ సంస్థ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు సూర్య పరామర్శ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** మండలంలోని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శంకరయ్య, కొంక నారాయణ లు మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య మరణించిన కుటుంబాలను పరామర్శించారు. శంకరయ్య, నారాయణ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా, మండల, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రో బాల్ ఆటలో ప్రథమ బహుమతి పొందిన రేణుక ఎల్లమ్మ గ్రూప్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ఈ నెల 18వ తేదీన జనగామ జిల్లాలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రోబాల్ ఆటలు నిర్వహించగా, నెల్లుట్ల గ్రామానికి చెందిన రేణుక ఎల్లమ్మ గ్రూప్ మహిళలు, ఈ త్రో బాల్ ఆటోలో పాల్గొని, ప్రథమ బహుమతిని సాధించారు. ఇందులో భాగంగా, సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, మన గ్రామానికి త్రో బాల్ ఆటోలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించినందుకు, గ్రామానికి మంచి పేరు తెచ్చారని వారు అభినందించారు. సమాజంలో మహిళలు క్రీడల్లో ముందుకు సాగాలని వారు ఈ ఆటలో పాల్గొన్నవారు మాచర్ల మమత, పేర బోయిన నిర్మల, బబ్బరి శ్వేత, నూకల లక్ష్మి, కడకంచి భార్గవి, బండి సునీత పాల్గొన్నారు.

## చెరువు నీటి సంఘాల ఏర్పాటెప్పుడు?

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జిల్లాలో చెరువుల అభివృద్ధి, నిర్వహణ కోసం నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో 2006లో ఎన్నికైన సాగునీటి సంఘాల పాలకవర్గాల పదవీకాలం 2008తో ముగియగా, అప్పటి నుంచి కొత్త కమిటీలు ఏర్పాటుకాలేదు. దీంతో చెరువుల నిర్వహణ, నీటి పంపిణి, పర్యవేక్షణ లోపించిందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం నీటి సంఘాలను ఏర్పాటుచేసి చెరువుల అబివృద్ధిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

## దేవతల బ్రహ్మోత్సవాలు మానవాళి సంక్షేమానికే: చినజీయర్ స్వామి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ / జనగామ:** దేవతల పేరుతో నిర్వహించే బ్రహ్మోత్సవాలు మానవాళి సంక్షేమానికే ఉపయోగపడతాయని శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి అన్నారు. జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం జరిగి 36 వసంతాలు నిండిన సందర్భంగా నిర్వహిస్తున్న తృతీయ పుష్కర వేడుకలలో జీయర్ స్వామి పాల్గొని ప్రారంభించి ఉత్సవాలకు సారథ్యం వహించారు. ఆదివారం అగ్ని పురుషుని ఆగమనంతో మహాసుదర్శన యాగంకు అంకురార్పణ జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పెద జీయర్ స్వామి వారు భూమి పూజ చేసిన ఈ దేవాలయం తృతీయ పుష్కర వేడుకలు జరుపుకోవడం ఆనంద దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కృష్ణమూర్తి, గోపయ్య, లక్ష్మి నర్సయ్య,, పాల్గొన్నారు.

## పసర జెడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి ఓఎస్ఎ కీలక నిర్ణయాలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పటు కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి ముఖ్యమైన తీర్మానాలు చేశారు సమావేశంలో కిచెన్ షెడ్ ముందు వరండా నిర్మాణం పాఠశాల విద్యుత్ వైరింగ్ మరమ్మతులు కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ సీసీ కెమెరాల రిపేర్ అలాగే పాఠశాలకు అందుతున్న ఆర్థిక సహాయం పై చర్చించారు కిచెన్ షెడ్ ముందు వరండా నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణపై మరింత సమీక్ష అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది విద్యుత్ వైరింగ్ మరమ్మతుల విషయంలో పాఠశాల నిధులు మిగులు నిధులు ఖర్చులు పూర్తి వివరాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. 0 విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా భవిష్యత్ కార్యచరణపై ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగింది.

# కమ్యూనిజమే ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగలదు

సిపిఎం జిల్లా కమిటీసభ్యులు నలిగంటి రత్నమాల.



**ప్రజాపక్షం / వరంగల్ :** కమ్యూనిజమే ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగలదని సిపియం జిల్లా కమిటీసభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు. సిపిఎం పార్టీ 2వరోజు రాజకీయ తరగతుల ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ రాజరిక వ్యవస్థ గాని, పెట్టుబడిదారీ వ్యవస్థ గాని, నియంతృత్వ వ్యవస్థ గాని, ప్రజాస్వామ్య వ్యవస్థ గాని ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించలేక పోయిందని అన్నారు. సోషలిజం లోనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలకు విద్యా, వైద్యం అందించడంలో, ఉపాధిని చూపించడంలో, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, ఉపాధి కూలీలకు చేతినిండా పని కల్పించడంలో, వృత్తులు చేసుకుని జీవించే వారికి సరియైన గౌరవాన్ని ఇవ్వడంలో, మూఢనమ్మకాలను పారద్రోలడంలో, శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి పథంలో నడిపించి వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించే విధంగా కృషి చేయడంలో ఎర్రజెండా రాజ్యాలు వాటి పరిపాలనలో ఆచరణలో చూపించాయన్నారు. మహిళలకు సమానత్వాన్ని కల్పించడంలో ముందు భాగాన నిలిచాయని, కుల అసమానతలు లేకుండా సామాజికంగా వారు కలిసి మెలిసి జీవించేలా అవకాశం ఉంటుందన్నారు. సోషలిస్టు వ్యవస్థలో శాంతి సౌఖ్యాల కోసం కృషి చేస్తారని, ప్రపంచంలోని అన్ని పరిపాలన పద్ధతులు గమనిస్తే ఈ విషయం మనకు స్పష్టంగా కనబడుతుందన్నారు. కమ్యూనిస్టు పాలనలో మనిషిని మనిషి దోచుకునే పద్ధతి ఉండదని కులాల కొట్లాటలు, మతాల మధ్య వైషమ్యాలు ఉండవని శ్రమ చేసేవారికి గౌరవం ఉంటుందన్నారు. ఈ దేశంలో దోపిడిని నిర్మూలించడానికి, కుల మత ప్రాంతీయ విద్వేషాలను చల్లార్చడానికి, సామాజిక అసమానతలను తొలగించడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలకై జరిగే ఆందోళన పోరాటాలలో ప్రజలందరినీ కదిలించి సమస్య ల పరిష్కారం కోసం కృషి చేసి సోషలిజం వైపుగా నడిచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ క్లాసులలో ప్రిన్సిపాల్ గా ఆరూరి కుమార్ వ్యవహరించగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు, వల దాసు దుర్గయ్య, నాయకులు రామ సందీప్, గున్నాల ప్రభాకర్, నాగపురి వెంకన్న, ఉదయ్, భవాని, కవిత, ఉసిల్ల కుమార్, జ్యోతి, కోమల, ఉపేందర్, వాణి, రవీందర్, సాంబమూర్తి, విజయ, శివ, రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నెక్కొండకు దక్కిన గౌరవం...అర్చక సంఘం అధ్యక్షుడిగా అఖిల్ సాయిశర్మ

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండకు చెందిన యువ అర్చకుడు, కీర్తి శేషులు బూరుగుపల్లి శివరామ్ శాస్త్రి సిద్ధాంతి కుమారుడు బూరుగుపల్లి అఖిల్ సాయిశర్మ భీమదేవరపల్లి మండల దూపదీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో నిర్వహించిన మండల అర్చకుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా, అఖిల్ సాయిశర్మకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆయన ఎంపిక పట్ల నెక్కొండ మండలంలోని అర్చకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆధ్యాత్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ అర్చక సేవలను మరింత బలోపేతం చేస్తూ అర్చకుల సంక్షేమానికి కృషి చేస్తారనే ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడిగా పరికి పవన్

**ప్రజాపక్షం / నల్లబెల్లి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యకుడిగా మండల కేంద్రానికి చెందిన పరికి పవన్‌ను జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్ ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు . మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన పరికి పవన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు . ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి పని చేస్తు నాకు బాధ్యత అప్పగించి ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు . నాకు మండల బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీనివాస్‌తో పాటు మండల పార్టీ ,గ్రామ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు .

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎంగందుల మురళి సతీమణి ఎనగందుల పుష్పలీల ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎండి నయిమ్, చెవ్వ కాశి నాదం, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు కన్నెబోయిన వెంకటయ్య ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బ్యాటరీ ట్రై సైకిల్ అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి దివ్యాంగుడు వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, తెరల యాకయ్య, ఇస్లావత్ సంతోష్, లావుద్యా నరేష్, చిర్ర శ్రీనివాస్, తెరల సదయ్య గౌడ్, సంకినేని ఎల్లస్వామి, ఐత రవి, పెండోటా శివ, చందు లక్ష్మణ్, ఐత జంపి, తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ నవరాత్రుల్లో విరోధిని, వహ్నివాసినిగా భద్రకాళి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీ నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఐదవ రోజు ఉదయం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అమ్మవారిని కాళీ క్రమానుసారం విరోధిని షోడశీ క్రమానుసారం వహ్నివాసిని స్వరూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున నిత్యాహ్నికాలు పూర్తి చేసిన అనంతరం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విరోధిని నిత్యాదేవి భక్తులకు శత్రువులపై విజయాన్ని ప్రసాదిస్తుందని, వహ్నివాసిని నిత్యాదేవి కర్మఫలప్రాప్తితో పాటు ఐశ్వర్యాభివృద్ధిని అనుగ్రహిస్తుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆషాఢ శుద్ధ పంచమి సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వందలాది మహిళలు ఆల యానికి చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు. పంచమి తిథి విశిష్టతను వివరిస్తూ పంచమీ పంచభూతేశీ పంచతన్మాత్రసాయికా అనే లలితా సహస్రనామావాక్యాన్ని ప్రధానార్చకులు ప్రస్తావించారు. ఈ టరోజున సారె సమర్పించడం వలన పంచభూతాలు ప్రసన్నమై ప్రకృతి సమతుల్యత నెలకొని, సర్వజనులకు శుభఫలితాలు కలుగుతాయని పేర్కొన్నారు. భక్తులకు మంచి నీటి వసతి , ప్రసాద పంపిణీ తదితర ఏర్పాట్లను ఈవో రామల సునీత పర్యవేక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూత్ ఫర్ సేవ వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. వరంగల్ చాప్టర్ సలహాదారు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రేన్ మార్కెట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కృష్ణకాలనీ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, జ్యామెట్రీ బాక్సులు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు అందించిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకుంటూ శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించడం సంస్థ లక్ష్యమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించిన యూత్ ఫర్ సేవ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల విద్యాధికారి గంప అశోక్‌కుమార్, యూత్ ఫర్ సేవ వాలంటీర్లు అనిల్ చారి, రాజ్‌కుమార్, నాగరాజు, ప్రవీణ్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా రంగశాయిపేట యూత్ ఫోర్స్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన తోటకూరి మమత(భర్త చేరాలు) చిన్న వయసులోనే క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఇటీవల కన్నుమూశారు. ఆమె మృతితో ఇద్దరు చిన్నారుల నిత్య, అక్షర తల్లి ప్రేమకు దూరమై అనాథలయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా ఉండడంతో చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రంగశాయిపేట యూత్ ఫోర్స్(ఆర్‌వైఎఫ్) సభ్యులు మానవత్వంతో స్పందించారు. తమకు చేతనైనంత మేరకు విరాళాలు సేకరించి, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు కోసం వారి పేర్లపై రూ.30వేల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేశారు. శనివారం ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ పత్రాలను చిన్నారులకు అందజేశారు. అలాగే వారి తక్షణ అవసరాల కోసం రూ.1016 నగదు సాయం కూడా అందించారు. ఈ సందర్భంగా ఆర్‌వైఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన నిత్య, అక్షరకు మనోధైర్యాన్ని అందించి, ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులే గొప్పవి అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ, భవిష్యత్తులో కూడా ఆ చిన్నారులకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ఆర్‌వైఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటిన రంగశాయిపేట యూత్ ఫోర్స్ సభ్యులను స్థానికులు హృదయపూర్వకంగా అభినందించారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు కూడా ఈ ఇద్దరు చిన్నారుల విద్య, భవిష్యత్తు కోసం తమ వంతు సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ బాధ్యులు, సభ్యులు, స్థానిక కాలనీ ప్రజలు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న ఆశయ సాధనకై పోరాడాలి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్



**ప్రజాపక్షం / నర్సంపేట :** అరుణోదయ నాగన్న ఆశయ సాధనకై పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ , అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు, ఇట్టబోయిన రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అజయ్ లు అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో నాగన్న సంతాప సభ వాల్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన విప్లవ గాయకుడు, పాటల ఊట అరుణోదయ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. విలాసవంతమైన జీవితాన్ని గడిపే అవకాశాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ తృణప్రాయంగా తిరస్కరించి పేద ప్రజల పక్షాన నిలబడిన మహోన్నత వ్యక్తి నాగన్న అని వారు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని స్వయంగా గత ప్రభుత్వం ఆహ్వానించినా, ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలనే సంకల్పంతో ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన అరుదైన విప్లవకారుడని పేర్కొన్నారు. నాగన్న తన జీవితాన్నే కాదు, తన కుటుంబాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన ఆదర్శవంతుడని అన్నారు. రైతులు, కూలీలు, అణగారిన వర్గాల బాధలను తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా చైతన్యాన్ని రగిలించిన సాంస్కృతిక యోధుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. నాగన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా, స్ఫూర్తి ఎల్లప్పుడూ ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తాయన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేద ప్రజల హక్కుల సాధన కోసం మరింత పట్టుదలతో ఉద్యమాలను కొనసాగించడమే నాగన్నకు అందించే గొప్ప నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా, డివిజన్ నాయకులు జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ,ప్రదీప్, భద్రాజి, లక్ష్మక్క, అశోక్, సౌందర్య,మల్లన్న, కర్నాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపాదుక పూజ మహోత్సవం



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలో గల గడి పెద్దాపూర్ గ్రామంలో శ్రీ శ్రీమద్రామ దుగు శివరామ దీక్షితుల అచల గురు సాంప్ర దాయకులు అచల పరిపూర్ణులు శ్రీ అమ్మ తాంబ సమేత ఆనందయ్య చార్యుల దేతికేం దుల ఛాయాపట పాదుకపూజ శ్రీ నిచ్చలా నంద కాశీనాథ్ ఆర్యుల స్వగృహములో ఘనంగా నిర్వహించారు. ప్రాద్దున 8 గంట లకు గురు గీతా పారాయణం 10 గంటలకు అఖండ గురు పాదుకపూజ తదనంతరం నిశ్చ లానంద కాశీనాథ్ ఆర్యుల ఆధ్వర్యంలో వేదాంత మహాసభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ప్రతినెల మూడవ ఆదివారం గురు పూజా కార్యక్రమం వేదాంత విచారణ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని గురు భక్తులు వేదాంత విచారణ సభలో పాల్గొనా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచల పరి పూర్ణులు నిచ్చలానంద కిషన్ ఆర్యులు, బోగేష్ ఆర్యులు, శ్రీశైలమర్యులు, స్వామి ఆర్యులు గురుభ్రాదులు తదితరులు పాల్గొన్నారు.

# చరణ్ టీవీ రిపోర్టర్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



ప్రజాపక్షం/కొడిపల్లి : మహమ్మద్‌నగర్ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎ స్)లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న షేక్ హర్షద్‌ను ధాన్యం కొనుగోలు వ్యవహా రంలో జరిగిన అవకతవకల అంశంపై బెదిరిం పులకు గురిచేసి, అతను ఆత్మహత్య చేసుకు నేలా ప్రేరేపించిన కేసులో చరణ్ టీవీ రిపో ర్టర్, సీతక ఒబులషి లింగం గౌడ్‌ను పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేప ట్టిన పోలీసులు ఒబలషి లింగం గౌడ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను సంబం ధిత న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.

# ఓటర్ ఎస్ఐఆర్‌పై అవగాహన శిబిరం

ప్రజాపక్షం/జనగామ టౌన్ : జమియత్ ఉలేమా జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక జామియా మసీదులో ఓటర్ ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన, ఫారాల నింపే శిబిరం నిర్వహించారు. సంరక్షకులు మౌలానా అబ్దుల్ హఫీజ్ ఖాస్మి ప్రారంభించి ఓటర్ల సకాలంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. శిబిరంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఫారాలు నింపి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ రహ్మాన్ సబీలి, కార్యదర్శి షాకీర్ హుస్సేన్ ఖాస్మీ, ఉపాధ్యక్షుడు జమాల్ షరీఫ్‌తో పాటు పలువురు బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 41 ఏళ్ల తర్వాత కలిసిన పదో తరగతి సహచరులు..



ప్రజాపక్షం/రామాయంపేట : నాలుగు దశా బ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పదో తరగతి సహచరుల కలయిక ఆప్యాయత, అను బంధం భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచింది. 41 సంవత్సరాల అనంతరం జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ మిత్రులు ఒకరి నొకరు అలింగనం చేసుకున్నారు. రామాయంపే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 198485 విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణం లోని ప్రగతి రిసార్ట్‌లో జరిగింది. ఈసందర్భంగా మాట్లా డిన పూర్వ విద్యార్థులు రేపు కలుద్దాం అంటూ విడిపోయిన రోజు నుండి మళ్లీ కలుసుకోవడానికి 41ఏళ్లు పట్టిందని పేర్కొన్నారు. కాలం, వయసు మారినా తమ మధ్య ఉన్న స్నేహం మాత్రం ఏమాత్రం మారలేదని చెప్పారు. ఉద్యో గాలు, వ్యాపారాలు అందరిని వేర్వేరు దారుల్లో నడిపించిన ప్పటికి ఈరోజు మాత్రం అందరూ కలుసుకోవడం జీవి తంలో మరుపురాని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఇప్పటికే ఈలోకాన్ని విడిచివెళ్లిన సహచరులను, దివంగత గురువు లను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమ య్యారు. అదే సమయంలో తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను ప్రత్యేకంగా సత్కరించి కృతజ్ఞతలు తెలి పారు. గురువులే తమ జీవితాలను తీర్చిదిద్దిన నిజమైన శిల్పులని పూర్వ విద్యార్థులు కొనియాడారు. చిన్నతనంలో మందలింపులు, క్రమశిక్షణ కోసం పడిన శిక్షలు అప్పట్లో కఠినంగా అనిపించినా అవే తమ జీవితాలను ఉన్నత స్థాయికి చేర్చాయని గుర్తుచేసుకున్నారు. గురువులు అందించిన విద్య, విలువలు క్రమశిక్షణ కారణంగానే గౌర వప్రదమైన స్థానం సంపాదించగలిగామని పేర్కొన్నారు. ఇకపై ప్రతి ఏడాది కలుసుకొని స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పూర్వ విద్యార్థులు నిర్ణయిం చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహక కమిటి సభ్యులను అభినందించారు. ఈఆత్మీయ సమ్మేళ నంలో గురువులు రఘురాములు, ప్రేమానందం, రాజిరెడ్డి లతో పాటు పూర్వ విద్యార్థులు పల్లె జితేందర్‌గౌడ్, నవాత్ సురేష్, ఎంవీ పవన్‌కుమార్, అశోక్, సత్తిరెడ్డి, నవాత్ శ్రీని వాస్, రవీందర్, బసన్నపల్లి రాజుయాదవ్, శివలాల్, కందుకూరి శ్రీనివాస్, పురుషోత్తం, గౌరిశెట్టి కిషన్, మంగలి నర్సింలు, దయాకర్, పొల్కం వాసు, జానా బాయ్, సునందతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం మల్లన్న స్వామికి జలాభిషేకం

## మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్



ప్రజాపక్షం/మెదక్ : సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని నవాబుపేట వీధిలో మల్లన్న స్వామి ఆలయంలో మల్లన్న స్వామికి జలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా వరుణ దేవుని పై ఒగ్గుకథ చెప్పారు. కుర్మసంఘం ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తెలు కరిగి పోతున్నా.. వర్షాలు లేక జిల్లాలో వరి నారు పోసిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. కరువు ఛాయలు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురి యాలంటూ వరుణదేవుని పూజలు నిర్వహించనట్లు తెలి పారు. ఈ సందర్భంగా మహిళలు వరుణ దేవుని పాటపా డతూ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు పెంటయ్య, ఆశయ్య, సాయిలు, లింగం, మల్లయ్య, ఒగ్గు కళాకారులు దుర్గయ్య, వెంకట్ రాములు, బీరప్ప, బిక్షపతి, యాదగిరి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణకు 1,00116 రూపాయల విరాలు




ప్రజాపక్షం/కొమురవెల్లి : శ్రీ కొమురవెల్లి మల్లికా ర్జున దేవాలయంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద విత రణ శాలకు విరాళం మహారాజ పోషకులుగా మర్రి రెడ్డి రాఘవరెడ్డి కవిత దంపతులు లింగంపల్లి కాలనీ చైతన్యపురి హైదరాబాద్ కు చెందిన వారు స్వామి వారికి రూ.1,00,116/ విరాళంగా చెల్లించారు. అన్నదాన స్కీం నందు సభ్యులుగా చేరారు. వారికి ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తగు రసీదు ఇచ్చారు. ఆలయ ప్రధాన మహాదేవుని మల్లికార్జున్ శేష వస్త్రం, ప్రసాదాన్ని అందించారు.

# నివాళులు

## అర్పించిన నాయకులు

ప్రజాపక్షం/జనగామ టౌన్ : పట్టణంలోని 29వ వార్డు గుండ్లగడ్డ ప్రాంతానికి చెందిన ధర్మేంద్ర అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీని వాస్ పూలమాలలు వేసి నివా ళులు అర్పించి వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, శివకుమార్, రామ కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిగా ఎంపికైన ఝరి (బి)గ్రామ యువకుడు

ప్రజాపక్షం/తానూర్ : మండలంలోని ఝరి(బి)గ్రామాని కి చెందిన యువకుడు యోగేష్ అరుదైన మైలురాయిని అ ధిగమించి ఆదివారం సరికొత్త రికార్డు సృష్టిం చారు.ఇటీవల వెలువడిన ఫలితాలలో ఆయన ప్రతిష్ఠాత్మకమైన ఆల్ ఇం డియా బార్ కౌన్సిల్ పరీక్షల్లో ఘన విజయం సాధించి, అధికారికంగా అడ్వకేట్‌గా ఎంపిక య్యారు.ప్రాథమిక విద్యాభ్యాసం నుండి ఎంతో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొం దారు. మొదట ఆయన సాంకేతిక రంగం వైపు అడుగులు వేసి విజయవంతంగా బి.టెక్ డిగ్రీ పూర్తి చేశారు.ఆ తర్వాత సమాజానికి సేవ చేయాలనే బలమైన సంక ల్పంతో న్యాయవ్యవస్థపై ఉన్న మక్కువతో ఎల్.ఎల్.బి విద్యను అభ్యసించి పూర్తి చేశారు.న్యాయ విద్య అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహించే అత్యంత కఠినమైన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించి, బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొందడం విశేషం.ఒక చిన్న గ్రామం నుండి వచ్చి, అటు సాంకేతిక విద్య , ఇటు న్యాయ విద్య రెండింటిలోనూ రాణించి,నేడు న్యాయవాదిగా అత్యున్నత కౌన్సిల్‌కు ఎంపిక కావడం పట్ల ఝరి బి గ్రామ ప్రజలు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు కొనియాడారు.

# కెసిఆర్ పై... విద్వేషపూరిత వ్యాఖ్యలు మానుకోవాలి

ప్రజాపక్షం/గజ్వేల్ : వేదిక ఏదైనా కెసిఆర్, వారి కుటుంబాన్ని తిట్టడమే సీఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని, మరోసారి కెసిఆర్ పై మూర్ఖంగా మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హెచ్చరించారు. గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 నెలల పాలనలో అద్భుతమైన ప్రగతితో దూసుకెళ్లిన రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి 30 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లినట్లు ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే కెసిఆర్ తో పాటు ఆయన కుటుంబం పై మాట్లాడలేని భాషతో, మూర్ఖంగా మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పని చేసే నాయకుడిగా ఎదగలేదని, అందుకే ఏమాత్రం విలువలు లేకుండా అడ్డగోలు మాట్లాడుతున్నట్లు ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఐదు దశబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమై నాలుగు దశా బ్దాలుగా ఓటమి ఎరుగని నేతగా, అన్నింటికంటే గొప్పగా రాదను కున్న తెలంగాణ రాష్ట్రాన్ని రక్తం చుక్క చిందకుండా, ప్రజా స్వామ్య బద్ధంగా పోరాడి ఢిల్లీ మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నేతని కొనియాడారు. అట్లాంటి గొప్ప నాయకుడిని చిల్లర మాటలతో తెలంగాణ ప్రజల హృదయాల నుండి వేరు చేయడం మూర్ఖత్వమే అవుతుందని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో హామీలిచ్చి వాటిని అమలు చేయలేక ప్రజలను పక్కదారి పట్టిస్తుం డగా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించినట్లు చెప్పారు. దమ్ముంటే కాళేశ్వరం నీటిని వదిలి పంటలను కాపాడాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే రైతుల నుండి తీవ్ర ఆగ్రహానికి గురికాక తప్పదని, తెలంగాణ ప్రజల నుండి పుట్టిన పార్టీని భూస్థాపితం చేయడం ఎవరితరం చేయడం కాదని వివరించారు.

# అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి...

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు



ప్రజాపక్షం/రామా-యంపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథ కంతో పాటు గతంలో చేప ట్టిన మిషన్ భగీరథ తాగు నీటి పథకాల్లో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు డిమాండ్ చేశారు. ఆది వారం ఆయన మాట్లా డుతూ అమృత్ పథకం కింద 7 కోట్లు, మిషన్ భగీరథ పథకం కింద 7.5 కోట్లతో చేపట్టిన తాగునీటి పనులు ప్రజలకు ఉపయో గపడకుండా అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్, ఏసీబీ లేదా ఉన్నత స్థాయి కమిటీలతో విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రామాయంపేట పట్ట ణంలో శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా 7 కోట్లు నిధులు మంజూరు చేసి కొత్తగా నీటి సౌకర్యం లేని ప్రాంతాల్లో పైప్‌లైన్ వేయడంతో పాటు ఎంపీడీవో కార్యాలయం వద్ద 5లక్షల లీటర్లు, తహశీల్దార్ కార్యాలయం వద్ద 4లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి ఆమెదం తెలిపిందన్నారు. అయితే డిపి ఆర్, అగ్రిమెంట్ నిబంధనలను పక్కన పెట్టి ఇప్పటికే మిషన్ భగీ రథ పైప్‌లైన్ ఉన్న ప్రాంతాల్లోనే మళ్లీ పైప్‌లైన్ వేస్తూ కోట్ల రూపా యల ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. ట్యాంకుల నిర్మాణంలోను నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు విధులను విస్మరించారని ఆరోపిం చారు. రామాయంపేటకు రోజుకు 23 లక్షల లీటర్ల తాగునీటి కేటాయింపు ఉన్నప్పటికి వాస్తవంగా కేవలం 10లక్షల లీటర్ల కన్నా తక్కువ నీరే వస్తుందని అయితే మిషన్ భగీరథ లాగ్‌బుక్‌లో మాత్రం పూర్తి స్థాయిలో నీరు వచ్చినట్లు నమోదు చేసి ప్రతి వారం మున్సిపల్ కమీషనర్, ఏఈలు సంతకాలు చేస్తున్నారని ఆరోపిం చారు. లాగ్‌బుక్‌ను స్వాధీనం చేసుకొని విచారణ జరిపితే వాస్త వాలు వెలుగులోకి వస్తాయన్నారు. ట్యాంకులను శుభ్రం చేస్తు న్నట్లు 20లక్షల వ్యయంతో బ్లీచింగ్ పౌడర్ కొన్నామని చెబుతున్న ప్పటికి ట్యాంకులను శుభ్రం చేయడంలేదన్నారు. అమృత్ భారత్, మిషన్ భగీరథ పథకాల్లో మంజూరైన నిధులపై పూర్తి స్థాయిలో విచారణ జరుపాలని రాగిరాములు డిమాండ్ చేశారు. లేకుంటే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామస్తుల సమక్షంలో ప్రజాభిప్రాయ స్వీకరణ చేయాలి

**వందల మందితో కలెక్టర్ ను కలుస్తాం.. బిఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి..**

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి,చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ నుండి వస్తున్న కాలుష్యం వల్ల రెండు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న చర్మ వ్యాధులు,కంటి చూపు, తలనొప్పి, శ్వాసకోశ, క్యాన్సర్ వంటి సమస్యల గురించి సుమారు 200 మంది మహిళలతో సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ ప్రతిమ సింగ్ ను కలిసి పూర్తిగా వివరించి, ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వకూడదని వినతి పత్రం అందజేస్తామని



తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ స్వీకరణ పేరుతో డబ్బులు ఇచ్చి ఎన్జీవోస్ తో పరిశ్రమకు అనుకూలంగా చెప్పించారని అన్నారు. ప్రజాభిప్రాయ స్వీకరణ మరోసారి కలెక్టర్ ప్రాతిమా సింగ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో నిర్వహించాలని కోరనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు కర్రీ నాగభూషణం ముదిరాజ్, పూల అర్జున్, పంజా బిక్షపతి ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు దాసరి నరేష్, కర్రె శేఖర్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కరుటే బెల్ట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో ఆదివారం రెంజుకి షోటోకన్ స్పోర్ట్స్ కరాటే కలర్ బెల్ట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ ప్రధాన పరీక్షాధికారిగా, విద్యాసాగర్, నాగేంద్ర, మణివానమ్ పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లాలోని వివిధ మండలాల నంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనాగా, పసుపు, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ విభాగాల్లో పలువురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విజేతలకు నగేష్ మాస్టర్ బెల్ట్‌లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరాటే శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని, ముఖ్యంగా అమ్మాయిలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ దినాకర్ తో పాటు అఖిల్, అభిరామ్, తణ్మయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన స్వాగతం

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామ శివారులో కాంగ్రెస్ పార్టీ రథసారథి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆదివారం హైదరాబాద్ నుండి నిజామాబాద్ జిల్లాకు వెళ్తుండగా మార్గమధ్యలో కళ్ళకల్ గ్రామంలోని ప్రియదర్శని హోటల్లో బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ సందర్భంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు పిసిసి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గజ్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఇరు వర్గాల మధ్య జరుగుతున్న విమర్శల గురించి మద్దూరి నాగరాజ్, వీరబోయిన ప్రవీణ్ కుమార్ లను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న వారికే అధిష్టానం మద్దతు ఉంటుందని పిసిసి స్పష్టం చేసినట్లు నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, అత్వల్లి కౌన్సిలర్ మల్లేష్, వార్డు సభ్యులు బంటు కవితా శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరేందర్ రెడ్డి, భరత్ రెడ్డి పాల్గొన్నారు.

## రహదారులకు నిధులు కేటాయించాలి

### మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండలం లోని ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాపన్నపేట నుంచి పెద్దశంకరంపేట వరకు మల్లంపేట, చికోడు గ్రామాల మీదుగా వెళ్లే సుమారు 16 కిలో మీటర్ల ఆర్ అండ్‌బీ రహదారిని వెడల్పు చేసి బలోపేతం చేయడానికి రూ.45 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ రహదారి అభివృద్ధి చెందితే మండల ప్రజలకు, రైతులకు, వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. పాపన్నపేట మండలంలోని నార్సింగి నుంచి కొడపాక వరకు సుమారు 9 కిలోమీటర్ల రహదారి అభివృద్ధి కోసం రూ.23 కోట్లు మంజూరు చేయాలని కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ రెండు రహదారులు ప్రజలకు అత్యంత కీలకమైనవని, వీటి అభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శాకంబరీ దేవిగా ఏడుపాయల వనదుర్గమ్మ

**ప్రజాపక్షం/పాపన్నపేట ;** మంజీరా నది ఏడుపాయలుగా పాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం, ఆధ్యాత్మిక వాతావరణం, ఆలయం చుట్టూ పచ్చని చెట్లు, బండరాళ్లు, గలగల పారే గంగమ్మ పరవళ్ళు, ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నామనిపించే అనుభూతి, ఇది పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం సొంతం, ఆషాడ మాసం మొదటి ఆదివారం పురస్కరించుకొని వనదుర్గామాతను శాకంబరీ దేవి రూపంలో విశేషంగా అలంకరించారు. అమ్మవారి అలంకరణ నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన ఎర్రం సంగీత రవీందర్ గుప్తా, కూరగాయలతో అలంకరణ చేయించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకంబరీ దేవి రూపంలో అమ్మవారు శోభాయ మానంగా భక్తులను దర్శనమిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మంజీరా నదీ



పాయలు, చెక్ డ్యామ్ లో పుణ్య స్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వనదుర్గమ్మ తల్లి.. అంటూ భక్తులు వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆలయ పరిసరాల్లోని షెడ్లు, పచ్చని చెట్ల కింద భోజనాలు చేసి ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

## మచ్చలేని సేవలకు ఘన సత్కారం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో పనిచేసిన పనిమంతుడు ఫణిరాజ్ అని జిల్లా టీఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు దొంతి నరేందర్ కొనియాడారు. హవేళీఘనపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా 41 సంవత్సరాల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన ఫణిరాజ్‌కు ఆదివారం ఏడుపాయల్లో ఏర్పాటు చేసిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగి హోదా కంటే ప్రజలకు అందించిన సేవలే అతని గుర్తింపుగా నిలుస్తాయని, ఫణిరాజ్ నాలుగు దశాబ్దాలకు పైగా ఎలాంటి మచ్చ లేకుండా విధులు నిర్వర్తించి సహోద్యోగుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఆయన క్రమశిక్షణ, అంకితభావం యువ ఉద్యోగులకు ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఫణిరాజ్‌ను ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ టీఎన్‌జీవో అధ్యక్షుడు శ్యాం, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకుడు భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఇక్బాల్ పాషా, గెజిటెడ్ సంఘం నాయకుడు జెల్ల సుధాకర్, గ్రంథాలయ సంస్థ ఉమ్మడి జిల్లా రిటైర్డ్ సెక్రటరీ కేబీఎన్ రాజు, టీపీటీఎఫ్ జిల్లా నాయకుడు యాదగిరి, ఎస్టీయూ నాయకుడు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య కేంద్రం కాదు..మూత్ర విసర్జన కేంద్రం..!

**అపరిశుభ్రత పిచ్చి మొక్కల మధ్య ఆసుపత్రి ప్రమరీ గోడ లేక దుర్వినియోగం, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** మండల కేంద్రలోని ప్రాథమిక పశువైద్య కేంద్రం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రంగా పరిసరాలన్నీ పిచ్చి మొక్కలతో అధ్వాన్నంగా హాస్పిటల్ దర్శనిమిస్తుంది. పశువులకు వైద్యం అందించాల్సిన కేంద్రం ప్రస్తుతం మౌలిక వసతుల లేమితో అవస్థలు పడుతోంది. భవనం శిథిలావస్థకు చేరుకోగా, వర్షం పడితే పైకప్పు కారుతోంది. ప్రహరీ గోడ లేకపోవడంతో కొందరు ఆసుపత్రి ఆవరణలోనే బహిరంగ మూత్ర విసర్జన కేంద్రంగా మార్చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. మహిళా వైద్యురాలు విధులు నిర్వహిస్తున్న కార్యాలయంలోనే ఇలాంటి దయనీయ పరిస్థితులు నెలకొనడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. పశువైద్య సేవల కోసం వచ్చే రైతులు, పశుపోషకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ''పశువులకు చికిత్స అందించే కేంద్రానికే చికిత్స అవసరమైంది'' అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన మరమ్మతులు, ప్రహరీ గోడ, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఫిర్యాదు చేసిన పట్టించుకోరా..?

**ఘటన జరిగి పది రోజులైనా ప్రజల ఆస్తిని కూల్చిన వారిపై చర్యలు ఎప్పుడు?**



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ గ్రామంలో 40 ఏళ్ల చరిత్ర ఉన్న బోరుబావి గదిని అనుమతి లేకుండా కూల్చివేసిన ఘటన జరిగి 10 రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోరా ప్రజా పరిషత్ మండల అధికారి నుండి అడిషనల్ కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నారు. గత వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఉన్న తాగునీటి బోరుకు అనుబంధంగా ఉన్న గదిని సర్పంచ్ అనుచరులు జేసిబి తో కూల్చివేశారు. ఈ బోరు ద్వారా గతంలో గ్రామ ప్రజలకు తాగునీరు అందించేదని ఇప్పుడు అది శిథిలావస్థలో ఉంది ప్రమాదకరం అని కుల్చడానికి పంచాయతీ తీర్మానం గానీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపిడిఓ అనుమతి గానీ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కూల్చే ముందు గ్రామసభలో కూడా చర్చించలేదని ఇప్పటివరకు ఒక్క అధికారి కూడా స్థలాన్ని సందర్శించలేదు. ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఆస్తి ధ్వంసం కేసులో 24 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. కానీ 10 రోజులు గడిచినా పోలీసులు కేసు రిజిస్టర్ చేయడం లేదని ఇది సర్పంచ్ కు మద్దతు కాదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

## రథయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** హరేకృష్ణ..సత్సంగం ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. హరేకృష్ణ సత్సంగం అంగరంగ వైభవంగా నిర్వహించిన జగన్నాథ రథయాత్రను మాజీ మంత్రి హరీష్ రావు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌నులు ప్రారంభించారు. జగన్నాథ రథయాత్ర సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రధాన వీదుల గుండా నిర్వహించారు.వేలాదిమంది భక్తులు ఈ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్నారు. నిర్వాహకులు మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌ను సన్మానించి ఆశీర్వచనం అందచేశారు. ఆనంతరం ప్రశాంత్‌నగర్ మైసమ్మ ఆలయం, బురుజు మైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.